www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 23 మార్చి 2024
5
చిత్తూరు

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: నగరంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఏఆర్వో, కమిషనర్ డాక్టర్ జె.అరుణ పరిశీలించారు. శుక్రవారం నగరపాలక సంస్థ పరిధిలోని 97, 99, 83, 123, 150 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల అధికారుల పేర్లు, హోదా, ఫోన్ నెంబర్ వంటి వివరాలను నమోదు చేయిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. స్థానిక ఓటర్ల సౌకర్యార్థం, సులభంగా వివరాలు తెలుసుకునేందుకు వీలుగా పోలింగ్ కేంద్రం గోడపై వివరాలను రాయిస్తున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ పోలింగ్ కేంద్రం నెంబరు, బిఎల్ఓ, సెక్టార్ అధికారి, స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఏఆర్వో, ఆర్వో, జిల్లా ఎన్నికల అధికారి వారి పేర్లు, ఫోన్ నెంబర్లను ఖచ్చితంగా రాయాలన్నారు. పై వివరాలను పోలింగ్ కేంద్రంపై నమోదు చేయడాన్ని పరిశీలించారు. నగరపాలక పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఇదే తరహాలో పేర్లు, ఫోన్ నెంబర్లను గోడపై స్పష్టంగా రాయించాలన్నారు. పోలింగ్ కేంద్రాల నిర్వహణపై ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈ గోమతి, ఎంఈ లోకేష్, వార్డు అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

- చిత్తూరు కార్పొరేషన్ మున్సిపల్ కార్మికులు భారీగా సిఐటియులో చేరిక

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఐక్య పోరాటాలను ఉధృతం చేయాలని, సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు భారీ సంఖ్యలో శుక్రవారం ఎఐటియుసి నుంచి సిఐటియు యూనియన్‌లో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తున్న ఏకైక కార్మిక సంఘం సిఐటియు అన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలపై పోరాటాలు చేసి జీవోలు సాధించిన చరిత్ర యూనియన్‌కు ఉందన్నారు. అలాంటి సిఐటియులో కార్మికులందరూ చేరడం అభినందనీయమన్నారు. కార్మికులపై పనిభారం పెరుగుతోందని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు చెప్పినట్లు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన రాష్ట్ర సమ్మెలో ప్రభుత్వం, కొన్ని సంఘాలు కార్మికులను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించినా, పోటీ కార్మికులను పెట్టాలని చూసినా కార్మికులందరూ ఎక్కడికక్కడ ఐక్యంగా అడ్డుకున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఎట్టకేలకు దిగివచ్చి మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచుతూ ఇతర సమస్యలపై పరిష్కారం చేసే దిశగా జీవోలు విడుదల చేసిందని, ఇది మున్సిపల్ కార్మికుల విజయం అన్నారు. పర్మినెంట్ ఉద్యోగులు ప్రతి సంవత్సరం అత్యధిక స్థాయిలో రిటైర్ అవుతున్నా, వారి స్థానాల్లో శాశ్వత ఉద్యోగాలు ఇవ్వకుండా తాత్కాలిక ఉద్యోగాలు ఇవ్వడం వల్ల ఉద్యోగులకు భద్రత లేకుండా పోతుందన్నారు. శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో పోరాటాలను ఉధృతం చేయడం ద్వారా ప్రభుత్వాలు దిగి వచ్చాయన్నారు. అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులు చేసిన పోరాటం వల్ల కార్మిక సమస్యలు పరిష్కారం అయ్యేలా పోరాటం నడిచిందన్నారు. చిత్తూరు కార్పొరేషన్‌లోనూ ప్రభుత్వం ఇచ్చిన జీవోల ప్రకారం ఔట్‌సోర్సింగ్ కార్మికులకు సంక్రాంతి అలవెన్స్ వెయ్యి రూపాయలు వెంటనే అమలు చేయాలని, యూనిఫామ్, చెప్పులు, సోపులు ఇవ్వాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం తప్ప వేరే మార్గం లేదన్నారు. ఈ సమావేశానికి చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు విజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రన్, జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు, యూనియన్ నాయకులు నాగరాజు, సుబ్రమణ్యం, గోపీ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ కార్మికులు

నూతన కమిటీ ఎన్నిక

చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిటీ ఎన్నిక శుక్రవారం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు, అధ్యక్షులు నాగభూషణం ఆధ్వర్యంలో జరిగింది.

- గౌరవాధ్యక్షులు – వాడ గంగరాజు
- అధ్యక్షులు – ఆర్.గణపతి
- ప్రధాన కార్యదర్శి – వీ.జె.విజయ్ కుమార్
- గౌరవ సలహాదారులు – ఎం.నాగరాజ, వి.నాగేశ్వరరావు, బి.యేసుపాదం
- కార్యనిర్వాహక అధ్యక్షులు – ఎకె.లోకనాదం, ఎస్.బాబు, డి.దొరస్వామి
- ఉపాధ్యక్షులు – డి.వరలక్ష్మి, వడివేలు నరసమ్మ
- ఆర్గనైజింగ్ కార్యదర్శులు – విఎన్.ఈశ్వరరావు, గణేష్ సుబ్రహ్మణ్యం
- కార్యదర్శులు – వెంకటేష్ యేసుపాదం రాజా, రాణి
- సహాయ కార్యదర్శులు – రాణి శ్రీనివాస్,
- ప్రచార కార్యదర్శులు – సాయి కృష్ణ, వెంకటేష్
- కోశాధికారులు ఈసోకు రాజ్యలక్ష్మి

కమిటీ సభ్యులు 15 మంది ఎన్నికయ్యారు.

నారీ మ్రోగించాలి ఓటు భేరీ..

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్: నారీమణులు ఓటు భేరి మ్రోగించాలని నగరపాలక సంస్థ అధికారులు పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్, కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, ఆర్వో ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఏఆర్వో, కమిషనర్ డాక్టర్ జె.అరుణ మార్గనిర్దేశంలో నగరపాలక సంస్థ పరిధిలో విస్తృతంగా ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వార్డు స్థాయిలో మహిళల చేత ఓటు హక్కుపై ర్యాలీలు, అవగాహన చేపట్టారు. ఇందులో భాగంగా జానకారపల్లి, గాయత్రి నగర్, మాపాక్షి వార్డు సచివాలయాల పరిధిలో శుక్రవారం మహిళలతో రంగోలి, ర్యాలీ నిర్వహించారు. మహిళలు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని, ముఖ్యంగా మహిళలంతా తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి చిన్నయ్య, ఆర్ఐ వెంకటేష్, మహిళలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రకటనలకు అనుమతి తప్పనిసరి: కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రచారానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలకు తప్పని సరిగా అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షన్మోహన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటి (ఎంసిఎంసి) అనుమతులు పొందాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి ఛైర్మన్‌గా, ఏఆర్వోగా డీఆర్వో పుల్లయ్య, సభ్యులుగా సోషల్ మీడియా ఎక్స్‌పర్ట్ నాగేశ్వరరావు, ఏఈఐఈ, కేంద్ర ప్రభుత్వ ఐ అండ్ బి మినిస్ట్రీ అఫిసియల్ బి.కె.సుధాకర్, ఎన్ఐసీ డీఐవో, మీడియా తరపున ప్రతినిధులుగా సి.ప్రభాకరరావు, హన్స్ ఇండియా రిపోర్టర్, శ్రీనివాసమూర్తి, స్టాఫ్ రిపోర్టర్ విశాలాంధ్ర, మెంబర్ సెక్రెటరీగా బి.పద్మజ, డిఐ పిఆర్వోలు వ్యవహరిస్తారని తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, ప్రైవేట్ ఎంఎఫ్‌లు లలో ప్రసారాల కొరకు ఎన్నికల కోడ్ అమలు రోజు నుండి, ప్రింట్ మీడియాలో ప్రకటనల కొరకు పోలింగ్ ముందు రోజులు, పోలింగ్ రోజున ప్రకటనల కొరకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసార అనుమతుల కొరకు వచ్చే పొలిటికల్ అడ్వర్టైజ్మెంట్‌లను ఎన్నికల నిబంధనల మేరకు ఉన్నవి, లేనివి పరిశీలించి ప్రీ సర్టిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రీ సర్టిఫికేషన్ కొరకు వచ్చే దరఖాస్తులను వరుస క్రమం ప్రకారం అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని ఎంసిఎంసి అనుమతులు లేకుండా ప్రసారం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

పెండింగ్ క్లెయిమ్‌లు పూర్తి చేయండి: ముఖేష్‌కుమార్ మీనా

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఓటరు క్లెయిమ్‌లకు సంబంధించి 6, 7, 8 ఫారాలను పూర్తి చేయాలని రాష్ట్ర చీఫ్ ఎలాక్టోరల్ అధికారి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. శుక్రవారం విజయవాడ నుండి ఆయన జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్‌ను నుంచి పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ మాట్లాడుతూ వచ్చిన 6, 7, 8 ఫారాలను 7రోజులలోగా పరిశీలించి పూర్తి చేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో అన్ని రకాల టిమ్స్ సంబంధించి నోడల్ ఆఫీసుర్లు నియమించడం జరిగిందన్నారు. పివోలు, ఏపివోలకు రెండో విడత శిక్షణ కార్యక్రమాలు సందర్భంగా ఈవిఎంల ద్వారా ప్రాక్టికల్‌గా శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు.

మోడీ కుతంత్రాలకు పరాకాష్ఠ

అరెస్టుపై పలు పార్టీల ఖండన

అధికారం కోసమే బిజెపి కుట్ర

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

మూడోసారి ఎలాగైనా అధికారం చేపట్టడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర రాజకీయాలకు తెరదీస్తోందని, ఇందులో భాగమే సిఎం కేజ్రీవాల్ అరెస్టు, కాంగ్రెస్ పార్టీ ఖాతాల మూసివేత అని ఇండియా వేదిక నాయకులు కేంద్ర ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో ఇండియా కూటమి నేతలు కల్లూరి బాలసుబ్రమణ్యం, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి, ఆప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటాచలపతి పాల్గొని మాట్లాడారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఉద్యమ పార్టీగా ఉద్భవించి పదేళ్ల కాలంలోనే జాతీయ పార్టీగా అవతరించి, అవినీతికి అడ్డుకట్ట వేసిందని అలాంటి పార్టీ ముఖ్యమంత్రి తమకు వత్తాసు పలకలేదని కక్ష సాధింపు చర్యతో అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఖాతాలను సీజ్ చేయడం బిజెపి కుట్ర రాజకీయాలకు నిదర్శనం అన్నారు. మతోన్మాదాన్ని ప్రేరేపిస్తూ, దేశాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా బిజెపి కుయుక్తా రాజకీయాలు చేస్తోందని, దేశ ప్రజలు బిజెపి చేస్తున్న అరాచకాలను గమనిస్తున్నారన్నారు. జరగబోయే ఎన్నికల్లో దేశ ప్రజలు భారతీయ జనతా పార్టీని తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు.

విలేకరుల సమావేశంలో ఇండియా వేదిక నాయకులు

కేంద్రంలో అధికారం చేపట్టేది కాంగ్రెస్సే : దామోదర రాజనర్సింహ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రాబోయే ఎన్నికల్లో ఇటు కేంద్రంలోనూ, అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. తిరుపతి సందర్శనార్థం వచ్చిన మంత్రిని పీసీసీ ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు, తిరుపతి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని, ఖచ్చితంగా బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని అన్నారు.

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

కేజ్రీవాల్ అరెస్టు కేంద్ర ప్రభుత్వ లౌకిక ప్రజాస్వామ్యవాదుల గొంతు నొక్కే చర్య.. ఎలక్టోరల్ బాండ్లు కుంభకోణాన్ని పక్కదోవ పట్టించేందుకు, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా కేజ్రీవాల్ అరెస్టు చేయడం వెనుక కుట్ర దాగి ఉందన్నారు. కేజ్రీవాల్ అరెస్టును పలు పార్టీలు ఖండించాయి.

ఎలక్టోరల్ బాండ్లు పక్కదారి పట్టించేందుకే : వి.నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి

బిజెపి ఎలక్టోరల్ బాండ్ల కుంభకోణాన్ని ప్రతిపక్షాలు బయట పెట్టడంతో పక్కదారి మళ్లించేందుకు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. ఇది అప్రజాస్వామిక చర్య. ఈ దుర్మార్గాన్ని రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు ఖండించకపోవడం ప్రజాస్వామ్యానికే మచ్చ. ఎన్నికల వేళ దేశ ప్రజలు బిజెపికి తగిన గుణపాఠం చెబుతారు.

ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే : నవీన్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్



ప్రతిపక్షాల అరెస్టులతో, ఈడీ దాడులతో భయపెట్టేందుకే బిజెపి కుట్ర పన్నుతోంది. ఎన్నికల్లో బిజెపి అక్రమాలు, అవినీతిని ప్రజలు చూస్తూ ఊరుకోరు. ఎన్నికల్లో ఓటు రూపంలో ఆ పార్టీకి బుద్ధి చెబుతారు. కేజ్రీవాల్ అరెస్టును కాంగ్రెస్ ఖండిస్తోంది.

బిజెపి పాలిత ప్రాంతాల్లో దాడులెక్కడ? : పి.అంజయ్య, ఆర్‌పిఐ

బిజెపి పాలిత ప్రాంతాల్లో అవినీతి అక్రమాలు జరగలేదా? తమకు లొంగని ప్రాంతీయ పార్టీలపై కక్షగట్టి దాడులు చేయడం శోచనీయం. లౌకికవాదులు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా బిజెపి ఆగడాలను అడ్డుకోకపోతే ఈ దేశ భవిష్యత్ సర్వనాశనం అవుతుంది.

మరీ దారుణం : చిన్నం పెంచలయ్య, సిపిఐ

కేజ్రీవాల్ అరెస్టు మరీ దారుణం. ఓ ముఖ్యమంత్రిని సైతం మోడీ ప్రభుత్వం వదలడం లేదు. ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించినా ఇంకా ప్రభుత్వ హుకుం ఏంటి? ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలి. ప్రజాస్వామ్యవాదులు బిజెపి ఆగడాలను ప్రచారం చేసి జనాన్ని చైతన్యవంతులను చేస్తున్నారనే ఇలాంటి చర్యలు.

ఇండియా కూటమిని ఎదుర్కోలేకే : చింతామోహన్, కేంద్ర మాజీ మంత్రి

ఎన్నికల సమయం దగ్గర పడడంతో ఇండియా కూటమిని ఎదుర్కొనే శక్తి లేక బిజెపి అధికార దుర్వినియోగానికి పాల్పడుతోంది. ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించి కేజ్రీవాలను అరెస్టు చేయించింది. కేజ్రీవాల్ అరెస్టులో ప్రభుత్వ యంత్రాంగం వేగంగా కదిలింది. మిగిలిన ముఖ్యమంత్రుల విషయంలో ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. బిజెపి ఎన్ని కుతంత్రాలు పన్నినా ఇండియా కూటమి విజయం ఖాయం.

ప్రజ్ఞ 2కె24లో విద్యార్థుల ఘనత

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: వేము ఇంజనీరింగ్ కళాశాల నిర్వహించిన జాతీయ స్థాయి ప్రజ్ఞ 2కె24 టెక్నికల్ సింపోసియంలో ఆర్‌కె డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల కరస్పాడెంట్ డికె బద్రినారాయణ తెలిపారు. వివిధ పోటీలు నిర్వహించగా అందులో బిజినెస్ క్విజ్ నందు ముక్త, సాయి దోలికాలు మొదటి బహుమతి, టెక్నికల్ క్విజ్ నందు తబసుంబేగం, హేమ, సింధు, హర్షితలు మొదటి బహుమతి, రెండవ బహుమతిగా వంశీ, ప్రవీణ్, కిషోర్, అభిషేక్‌లు గెలుపొందారు. పోస్టర్ ప్రెజెంటేషన్‌లో నిత్య, జ్ఞాన ప్రసన్నలు మొదటి బహుమతి గెలుపొందారు. పై పోటీలో ఆర్‌కె డిగ్రీ కళాశాల విద్యార్థులు, స్థానిక ఎంబీఏ, ఎంసీఏ, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో పోటీ పడి గెలుపొందడం తమకు సంతోషంగా ఉందని కళాశాల కరస్పాడెంట్ అన్నారు. విద్యార్థులు పుస్తక పఠనంతో పాటు ఆధునిక నైపుణ్యంతో అభివృద్ధి పెంచుకోవడానికి ఇటువంటి పోటీలు సహాయ పడుతాయని ప్రిన్స్‌పాల్ ఎం.రమేష్‌బాబు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల కరస్పాడెంట్, ప్రిన్స్‌పాల్, ఇతర అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

వలంటీర్ మధన్‌ను విధుల నుంచి తొలగింపు

- మరో వలంటీర్ రాజీనామా

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు:

మండల కేంద్రంలో ద్విచక్రవాహనంపై వైసీపీ జెండాలతో తిరిగిన వలంటీర్ మధన్‌ను అధికారులు విధుల నుంచి తొలగించారు. అదేవిధంగా గంగాధర నెల్లూరుకు చెందిన మరో వలంటీర్ డిల్లీకుమార్ స్వచ్ఛందంగా రాజీనామా చేశారు.

జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థి

- అభినందించిన మంత్రి

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్:

జాతీయ స్థాయి బాల్‌బాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ చూపిన నగరి పట్టణానికి చెందిన క్రీడాకారుడు భానుప్రకాష్‌ను మంత్రి రోజా శుక్రవారం తన నివాసం వద్ద అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారుడు మాట్లాడుతూ గత ఏడాది అక్టోబరు నెలలో నగరి కేవీకే మైదానంలో మంత్రి ఆర్కేరోజా తన ఛారిటబుల్ ట్రస్టు ద్వారా 8వ రాష్ట్రస్థాయి జూనియర్ బాల్‌బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించారని, ఆ పోటీల్లో ఉత్తమ ప్రతిభ గలవారిని గుర్తించి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. నిర్వాహకప్రాంతం చిత్తూరు జిల్లా నగరి నుంచి తనకు అవకాశం దక్కిందన్నారు. భీహార్ పాట్నాలో ఈ నెల 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరిగిన జాతీయ స్థాయి బాల్‌బాడ్మింటన్ పోటీల్లో పాల్గొన్నామని ఆ పోటీల్లో రాష్ట్ర జట్టు జాతీయ స్థాయిలో ఛాంపియన్‌గా నిలిచిందన్నారు. మంత్రి నిర్వహించిన పోటీల కారణంగానే తనకు అవకాశం దక్కిందని అందుకు కృతజ్ఞత చెప్పడానికి మంత్రివద్దకు విచ్చేసి దుస్సాలువతో సత్కరించడం జరిగిందన్నారు. క్రీడాకారులను తన సహకారం ఎప్పుడూ ఉంటుందని మంత్రి అన్నారు. క్రీడాకారుని వెంట అతను విద్యనభ్యసించే కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థికి ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫీజు మినహాయిస్తున్నట్లు ప్రకటించారు.

బిజెపికి పతనం తప్పదు: సజ్జద్ బాషా

ప్రజాశక్తి-పుంగనూరు:

ఆరోపణలతోనే ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం దురదృష్టకరమని ఇది బిజెపి పతనానికి నాంది అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు సజ్జాద్ బాషా అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రిని అరెస్టు చేయడాన్ని శుక్రవారం ఓ ప్రకటనలో ఆయన తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా ఇండియా కూటమిలోని సభ్యులను అరెస్టులు చేయడం మంచిది కాదన్నారు. బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు కాంగ్రెస్ మిత్రపక్షాలను లక్ష్యంగా చేసుకొని ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ ఉందని ఆరోపించారు. ప్రజలలో రాజ్యాంగాన్ని అభాసుపాలు చేస్తున్నారని పేర్కొన్నారు. తప్పకుండా రాబోవు రోజుల్లో బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు.

నిరాశ్రయులకు ఉచిత వైద్య శిబిరం



ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: నిరాశ్రయులకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలు నిరంతరం నిర్వహిస్తున్నట్లు సపోర్ట్ సంస్థ అధ్యక్షులు నిరాశ్రయుల వసతి గృహ నిర్వాహకులు జోసెఫ్ రాజు తెలిపారు. మెప్మా, నగరపాలక సంస్థ సహకారంతో చిత్తూరులో సపోర్ట్ సంస్థ నిర్వహిస్తున్న న్యూ కైనకట్టు వీధిలో ఉన్న నిరాశ్రయుల వసతి గృహంలో శుక్రవారం ఆర్‌విఎస్ హాస్పటల్ సహకారంతో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జోసఫ్ రాజు మాట్లాడుతూ ఆర్‌వీఎస్ హాస్పిటల్ డాక్టర్ ఖలీద్, డాక్టర్ భబిత నిరాశ్రయులకు వైద్య సేవలందించి ఉచితంగా మందులు పంపిణీ చేసి దాతృత్వం చాటుకోవడం గొప్పవిషయం అన్నారు. అనంతరం స్త్రీల కోసం మెప్మా వారు అందించినటువంటి వాటర్ డిస్పెన్సరీని డాక్టర్స్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో పిఆర్‌ఓ బద్రి, సిస్టర్ రిషిత, సిస్టర్ జ్యోతిక, వసతి గృహ సిబ్బంది ప్రమీల శశిరేఖ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతు మృతిపై ఎస్పీ సీరియస్

- వెదురుకుప్పం ఎస్ఐ వెంకటేశ్వర్లు వీఆర్‌కు బదిలీ
- మరో ఇద్దరి పోలీసులపై సస్పెన్షన్‌కు డీఎస్పీ సిఫార్సు

చంద్రశేఖర్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: గ్రామంలో అందరూ చూస్తుండగా పోలీసులు షర్టు పట్టి ఈడ్చుకెళ్లారనే అవమానంతో రైతు చంద్రశేఖర్ బలవన్మరణానికి పాల్పడిన సంఘటపై చిత్తూరు ఎస్పీ స్థానిక పోలీసులపై సీరియస్ అయినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే ఎస్ఐ వెంకటేశ్వర్లును వీఆర్‌కు బదిలీ చేశారు. రైతును ఇబ్బంది పెట్టిన కానిస్టబుల్ వేలు, హోం గార్డు ఆశీర్వాదంను సస్పెండ్ చేయాలని డీఎస్పీ కె.నరసింహమూర్తి ఉన్నతాధికారులకు సిఫార్సు చేశారు. గురువారం సివిల్ తగాదాపై వచ్చిన ఫిర్యాదు అడ్డంపెట్టుకొని రైతు చంద్రశేఖర్‌ను ఉద్దేశపూర్వకంగానే గ్రామంలో అవమానించేలా కానిస్టబుల్, హోంగార్డులు ప్రవర్తించడం. చొక్కా పట్టుకొని, మెడపట్టి తోసుకుంటూ పోలీస్‌స్టేషన్‌కు తరలించడం, అక్కడ రైతు చంద్రశేఖర్‌పై ఎస్ఐ వెంకటేశ్వర్లు దాడి చేయడాన్ని స్థానికులు పూసగుచ్చినట్లు నగరి డీఎస్పీ కె.నరసింహమూర్తి, కార్వేటినగరం సీఐ సత్తిబాబులకు వివరించారు. పూర్తి స్థాయి విచారణ అనంతరం ఎస్ఐ వెంకటేశ్వర్లును వీఆర్‌కు బదిలీ చేశారు. కాగా కానిస్టబుల్ వేలు, హోంగార్డు ఆశీర్వాదంలది పూర్తి తప్పు ఉందని తేలడంతో సస్పెండ్ చేయడానికి ఉన్నతాధికారులు డీఎస్పీ సిఫార్సు చేశారు. మృతుడు చంద్రశేఖర్ భార్య సంపూర్ణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. శుక్రవారం మృతదేహానికి పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్ మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

చంద్రశేఖర్‌కు నివాళి

మండలంలోని మాంబేడు పంచాయతీ మర్రిమాకుల కండ్రిగకు చెందిన ఆత్మహత్య చేసుకోవడాన్ని తెలుసుకున్న టీడీపీ నేతలు శుక్రవారం ఆ గ్రామానికి చేరుకొని నివాళులర్పించారు. అతని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. రైతు చంద్రశేఖర్‌పై అన్యాయంగా, దౌర్జన్యంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకులు కిషన్‌చంద్, చాణిక్యప్రతాప్, ప్రసాద్‌లు డిమాండ్ చేశారు.

నేడు టిడిపి సమావేశం

ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలో టీడీపీ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు టి.ఎం.బాబు నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25, 26 తేదీల్లో కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటనలో భాగంగా ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. చంద్రబాబు పర్యటన ఏర్పాట్లుకు సంబంధించి విషయాలను కేడర్ చర్చించడం జరుగుతుందన్నారు.

వర్క్ బుక్స్ పరిశీలన

ప్రజాశక్తి-సోమల: సోమల పంచాయతీ చిన్న సోమల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల వర్క్ బుక్స్‌ను ఎంఈఓ శివరత్నమ్మ శుక్రవారం పరిశీలించారు. ఆమె విద్యార్థులను పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాలను ప్రశ్నలు వేసి సమాధానాలను రాబట్టారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

పార్టీ ప్రచారాలకు దూరంగా ఉండాలి: తహశీల్దార్

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: పార్టీ ప్రచారాలకు దూరంగా ఉండాలని తహశీల్దార్ సుభద్రమ్మ అన్నారు. శుక్రవారం మండల కార్యాలయంలో అంగన్‌వాడి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుభద్రమ్మ మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ప్రభుత్వంలో పనిచేస్తున్న అధికారులు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని నియమావళిని అతిక్రమించి పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివశంకర్, ఏవో శ్రీధర్, అంగన్వాడి సూపర్వైజర్లు జయశ్రీ, రెడ్డికళ్యాణి పలువురు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

ప్రజాశక్తి-రామకుప్పం: ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సమస్యాత్మకంగా ఉన్న గ్రామాల్లో కేంద్ర బలగాల కవాతు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో కుప్పం డివిజన్ డిఎస్పి శ్రీనాథ్ ఆధ్వర్యంలో సుమారు 80మంది పోలీసు బలగాలతో ఉన్సిగానిపల్లి, గోవిందపల్లి, కొల్లుపల్లి, విజలాపురం గ్రామాల్లో కవాతు నిర్వహించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరగాలని కుప్పం డీఎస్పీ సూచించారు. ప్రతి ఓటరు స్వచ్ఛందంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐ ఈశ్వర్ రెడ్డి ,ఎస్సై శివకుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రంలో అధికారం

కాంగ్రెస్‌దే: దామోదర రాజనర్సింహ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాబోయే ఎన్నికల్లో ఇటు కేంద్రంలో, అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. తిరుపతి సందర్శనార్థం వచ్చిన మంత్రిని పీసీసీ ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు, తిరుపతి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని, కచ్చితంగా బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ అధికారం చేపడుతుందన్నారు.

ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శాలివాహన చక్రవర్తి జయంతిని నగర పరిధిలోని మొల్ల విగ్రహం వద్ద శుక్రవారం టిడిపి తిరుపతి పార్లమెంటు శాలివాహన కమిటీ కన్వీనర్ ఆముదాల తులసీదాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శాలివాహన శకంకు నాందిగా నిలిచిన శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలను నిర్వహించుకోవడం కుమ్మరి సామాజిక వర్గం అదృష్టంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, రెడ్డప్ప, మల్లికార్జున, నరసయ్య, గురవయ్య, వెంకటేష్, గురుస్వామి, అర్జునయ్య, నరేష్ పాల్గొన్నారు.

అధ్యాపకుల రిక్రూట్‌మెంట్ డ్రైవ్

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ సంస్కృత విద్యాలయంలోని మోడల్ కెరీర్ సెంటర్లో అరుణాచల్ ప్రదేశ్లోని వివేకానంద కేంద్ర పాఠశాలల్లో సంస్కృత అధ్యాపకుల నియామకాలకు రిక్రూట్మెంట్ డ్రైవ్‌ను విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విసి ఆచార్య జిఎస్ఆర్ కృష్ణమూర్తి విచ్చేసి విశ్వవిద్యాలయంలో చదివేటువంటి విద్యార్థులకు అధ్యాపనంతో పాటుగా వారి ఉద్యోగం–ఉపాధి విషయంలో శ్రద్ధ తీసుకుంటోందన్నారు. ఇందులో భాగంగానే మోడల్ కెరీర్ సెంటర్ ద్వారా అరుణాచల్ ప్రదేశ్ లోని వివేకానంద కేంద్ర పాఠశాలల్లో సంస్కృత అధ్యాపకులకు టీజీటీకి ఇంటర్వ్యూలు నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్.జె.రమాశ్రీ, మోడల్ కెరియర్ సెంటర్ కోఆర్డినేటర్ డా.జె.బి చక్రవర్తి, అరుణాచల్ ప్రదేశ్ లోని వివేకానంద కేంద్ర పాఠశాల ప్రిన్సిపల్ కె.జయసర్కార్, హెచ్.ఆర్ డిపార్టుమెంటు అనిమేశ్, ఎం.మారుతిమోహన్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

'అన్నమాచార్య'లో ఎన్ఎస్ఎస్ శిబిరం

ప్రజాశక్తి - మంగళం (తిరుపతి) : రేణిగుంట మండలంలోని కరకంబాడి రోడ్డులో ఉన్న అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలో శుక్రవారం ప్రత్యేక శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. సి. నాధముని రెడ్డి మాట్లాడుతూ జాతీయ సేవ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని సోమవారం నుండి మర్రిమంద గ్రామంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వీధులని శుభ్రం చేశారు. పాఠశాల దేవాలయాల దగ్గర ఉన్న ముళ్లపొదలను తొలగించారు. వైద్య శిబిరం గురించి గ్రామం లోని ప్రతి ఇంటికి వెళ్లి సమాచారం ఇచ్చారు. మూడవ రోజు బుధవారం మర్రిమంధ గ్రామంలోని యమ్ పి యు పి స్కూల్ లోని విద్యార్థుల కి విద్య మీద అవగాహన నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు అందరికీ క్రీడలు ఆటలు నిర్వహించి బహుమతులని అందించారు. ప్లాస్టిక్‌వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమలలో యాన్ ఎస్ ఎస్ సమన్వయకర్తలు, వాలంటీర్లు,పి ఎ బాలకృష్ణ పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

ప్రజాశక్తి -ఏర్పేడు:

ఏర్పేడు పిఎస్ పరిధిలో శుక్రవారం ఏర్పేడు ఎస్ఐ ఆధ్వర్యంలో బిఎస్ఎఫ్ బలగాలతో పాటు ఎన్నికల కోసం పాపానాయుడుపేట, వికృతమాల, గోవిందవరం, మునగలపాలెం గ్రామాలలో పోలీసు కవాతు నిర్వహించారు.

తిరుపతి సిటీ :అనంతపురం రేంజ్ డీఐజీ ఆర్.ఎన్. అమ్మిరెడ్డి, జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఆధ్వర్యంలో తిరుపతి సబ్ డివిజన్, అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. శుక్రవారం స్థానిక అమెరికన్ బార్ నుంచి ఫ్లాగ్ మార్చ్ ప్రారంభమై సత్యనారాయణపురం, రాఘవేంద్ర నగర్ మీదుగా రాజీవ్ గాంధీ కాలనీ, జీవకోన, క్రాంతి నగర్, అంబేద్కర్ సర్కిల్, సత్యనారాయణపురం జడ్పీ హైస్కూల్ ప్రాంతాల పరిధిలో సాగింది.

శ్మశాన వాటికకు స్థలం మంజూరు చేయండి..

ప్రజాశక్తి - బాలాయపల్లి :

శ్మశాన వాటికకు స్థలం మంజూరు చేయాలని మండల గిరిజనులు తహశీల్దారుకు శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గిరిజ నులు మాట్లాడుతూ శ్మశానానికి స్థలం లేక అవస్థలు పడుతున్నామని తెలిపారు. గిరిజనవాడలో ఎవరైనా మృతి చెందితే శ్మశాన స్థలం లేక ఎక్కడ పడితే అక్కడ ఖననం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.గిరిజనులకు శ్మశాన స్థలం కేటాయించాలని పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని, పదేళ్లు అవుతున్నా స్పందన లేదన్నారు. తహశీల్దారు స్పందిస్తూ ప్రభుత్వ స్థలం ఎక్కడ ఉందో సేకరించి వెంటనే మండల కేంద్రంలో ఉన్న గిరిజనులకు శ్మశాన స్థలం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

పర్యావరణాన్ని రక్షించుకోవాలి: జడ్జి

ప్రజాశక్తి-పలమనేరు: ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని రక్షించుకోవడంలో ప్రత్యేక పాత్ర పోషించాలని జడ్జి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎద్దుల సంత వీధిలో ఉన్న మున్సిపల్ వాటర్ పంప్ హౌస్ వద్ద మండల న్యాయ సేవా సంస్థ, పలమనేరు సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ త్రాగునీటిని వృధా చేయకూడదని, వర్షపు నీటి కోసం ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు విరివిగా నాటాలని, పర్యావరణాన్ని పెంపొందించి వాతావరణ కాలుష్యం అరికట్టాలని, భావితరాలకు నీటిని అందించాలని అన్నారు. న్యాయవాది భాస్కర్ మాట్లాడుతూ పట్టణంలోని మహిళలకు త్రాగునీటిపై, పర్యావరణంపై అవగాహనను కల్పించామన్నారు.

వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు: థామస్

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: తాము అధికారంలోకి వస్తే వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసి తీరుతానని టీడీపీ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. వెయ్యి ఎకరాల్లో ఇండస్ట్రీయల్ పార్కు తీసుకొచ్చి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెప్పారు. శుక్రవారం మండలంలోని వరత్తూరు పంచాయతీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు గోపాల్ రెడ్డి, కోదండ రెడ్డితో పాటు నరసింగాపురం గ్రామానికి చెందిన 35కుటుంబాల టిడిపిలో చేరారు. వారికి డాక్టర్ థామస్, జనసేన నేత పొన్నా యుగంధర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అదే గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ధనుంజయ నాయుడు, జ్యోతి యాదవ్, మునిరత్నంనాయుడు, నాగరాజు నాయుడు, నరసింహులు, సోమశేఖర్ నాయుడు, తులసిరెడ్డి లోకనాథం, స్వామి దాస్, కృష్ణం నాయుడు, చిట్టిబాబు నాయుడు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరుతున్న పలువురు నాయకులు

చట్టాన్ని అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు తప్పవు..

ప్రజాశక్తితో సీఐ సుదర్శన ప్రసాద్ ముఖాముఖి

ప్రజాశక్తి-పూతలపట్టు: చట్టానికి అందరూ సమానులే.. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అధికమిస్తే.. క్రిమినల్ కేసులు తప్పవని పూతలపట్టు సీఐ సుదర్శన ప్రసాద్ తీవ్రంగా హెచ్చరించారు. ప్రస్తుతం అమలులో ఉన్న కోడ్ నియమ నిబంధనలపై ప్రజాశక్తి ఆయనతో ముఖాముఖి నిర్వహించింది. పలు ప్రశ్నలకు ఆయన కింది విధంగా జవాబులు ఇచ్చారు.

ప్రజాశక్తి: కోడ్ ఉల్లంఘన కింద ఎలాంటి కార్యక్రమాలు వస్తాయి..?

సీఐ: కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుంచి బహిరంగ ప్రదేశాల్లో పార్టీలకు సంబంధించిన ఎలాంటి బోర్డులు ఫ్లెక్సీలు కనిపించరాదు. అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు, ప్రచారాలు నిర్వహించరాదు.

ప్రజాశక్తి: అనుమతులు ఏ విధంగా తీసుకోవాలి..?

సీఐ: నాయకుల ప్రచారం, బహిరంగ సమావేశాలు, వాహనాలకు పార్టీ స్టిక్కర్లు ఫ్లెక్సీలు ఏర్పాటుకు తప్పనిసరిగా ఆర్‌వో (రిటర్నింగ్ ఆఫీసర్) అనుమతులు తీసుకోవాలి. సువిదా యాప్ ద్వారా ఆన్లైన్లో అనుమతులు పొందవచ్చు.

ప్రజాశక్తి: అనుమతులు లేకుండా ప్రచారం, సమావేశాలు నిర్వహిస్తే ఎలాంటి చర్యలు తీసుకుంటారు..?

సీఐ: అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహించినా.. ప్రచారాలు చేసినా.. వాహనాలకు పార్టీ స్టిక్కర్లు అతికించినా క్రిమినల్ కేసులు బనాయించబడుతుంది. వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది.

ప్రజాశక్తి: ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద అల్లర్లు సృష్టించే రౌడీ మూకలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

సీఐ: పూతలపట్టు మండలంలో ఇదివరకే ఎన్నికల సమయాల్లో అల్లర్లు సృష్టించే వారి వివరాలను, రికార్డులను గుర్తించడం జరిగింది. ఇందులో భాగంగానే ఇప్పటికే 164మందిని బైండోవర్ చేయడం జరిగింది. పోలింగ్‌కు అంతరాయం కలిగించే మరి కొంతమందిని గుర్తించి బైండోవర్ చేయడం జరుగుతుంది. ఎన్నికల సమయంలో కొంతమందిని పోలీసుల అదుపులో కూడా ఉంచుకుంటాం.

ప్రజాశక్తి: సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ఎలాంటి దృష్టి పెడుతున్నారు..?

సీఐ: సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ఈమారు ప్రత్యేక దృష్టి పెడుతున్నాం. పూతలపట్టు మండలంలో పి.కొత్తకోట, పూతలపట్టు, వావిల్ తోట, ఎం.బండపల్లి, గొడుగు చింత, పేట అగ్రహారం, బంధార్లపల్లె పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రంగా గుర్తించడం జరిగింది. ఇప్పటికే ఈ పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రత్యేక పోలీసు బలగాలతో కవాతు నిర్వహించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నాం.

సీఐ సుదర్శన ప్రసాద్

ప్రజాశక్తి: ఎన్నికల సందర్భంగా ప్రజలకు మీరిచ్చే సందేశం..?

సీఐ: ప్రజలు సహకరించాలి. ఎన్నికల సమయంలో లేదా ఇతర చట్ట విరుద్ధమైన కార్యక్రమాలకు సంబంధించి ప్రజలు పోలీసులకు అన్ని విధాలుగా సహకరించాలి. ప్రజా ప్రతినిధులు ఓటర్లను వివిధ రకాలుగా ప్రలోభాలకు గురి చేస్తే సమాచారం ఇవ్వడం ద్వారా పోలీసులు వెంటనే తగిన చర్యలు తీసుకుంటారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాం. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది.

పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందించాం: నారాయణస్వామి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: ప్రజలందరికీ పూర్తి పారదర్శకంగా సంక్షేమ ఫలాలను అందజేశామని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. శుక్రవారం ఎస్ఆర్ పురం మండలం తయ్యూరు, శెట్టివానత్తంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి, వైసీపీ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా షికారి కాలనీలో స్కూల్ పిల్లలను అమ్మఒడి, నాడు నేడు పనులలో విద్యాతీరు ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. నారాయణస్వామి మాట్లాడుతూ ఒకప్పుడు షికారిలు అంటే నాగరికతకు దూరంగా ఉండేవారు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వీరి జీవన శైలి మారిందన్నారు. అందుకు సంతోషంగా ఉందన్నారు. వైసీపీకి మరో సారి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సరిత, జెడ్పిటిసి రమణ, సర్పంచులు రఘునాథరెడ్డి, ధనంజయ రెడ్డి, ఉమామహేశ్వరి, వరదమ్మ, నాయకులు ఉప్పయ్య, జనార్ధన్, ప్రసాద్ రెడ్డి మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత పాలనకు చరమగీతం పాడాలి: ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-రామకుప్పం: రాష్ట్రంలో వైసిపి మోసపూరిత పాలనకు చరమగీతం పాడేలా ప్రతి ఒక్కరూ టిడిపిని ఆదరించాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, చంద్రబాబు పీఏ మనోహర్ కోరారు. శుక్రవారం పట్టణంలోని బజారువీధి, ఆవుల కుప్పం గ్రామాల్లో ఇంటింటా ప్రచారాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. పెరిగిన నిత్యావసర ధరలు పేదలను ఉక్కిరిబిక్కిరి చేస్తోందనీ, అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, సంక్షేమ పథకాలు కొందరికే పరిమితం అయిందన్నారు. కార్యక్రమంలో ఆనంద్‌రెడ్డి, మునస్వామి, నరసింహులు, రామమూర్తి, నాగభూషణం, సుబ్రి, విజయ్ రెడ్డి, బాలు, సతీష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

ప్రజాశక్తి-సోమల: సోమల పాల డైరీ సమీపంలో మురుగునీటి కాలువ పిచ్చి మొక్కలు చెత్తాచెదారంతో నిండిపోయి ఉంది. మురుగు నీరు నంజంపేట–సోమల మార్గం రోడ్డుపై ప్రవహిస్తూ ఉండడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో నూతన సచివాలయం నుండి బజారు వీధి గుండా ప్రవహిస్తూ ఊరి చివర ఉన్న దిగువకుంటలోకి వెళతుంటాయి. అయితే మురుగునీటి కాలువ శుభ్రం చేయకపోవడం పిచ్చి మొక్కలు కాలువ ఇరువైపులా ఏపుగా పెరిగి ఉండడంతో మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తున్నాయి. సచివాలయ సిబ్బంది పరిస్థితిని పరిశీలించి మురుగునీరు రోడ్డుపై ప్రవహించకుండా కాలువలోనే సజావుగా ప్రవహించే విధంగా చూడాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

కనుమరుగయ్యే దుస్థితిలో గానుగ పరిశ్రమ: మాజీ మంత్రి

బెల్లం తయారీని పరిశీలిస్తున్న మాజీ మంత్రి

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి:

కనుమరుగయ్యే దుస్థితికి చెరుకు గానుగలు చేరుకున్నాయని మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బైరెడ్డిపల్లి మండలంలోని కమ్మనపల్లి పంచాయతీ పరిధిలో గల గోపాలపురం, జోగిండ్లు, ఎర్ర కదిరేపల్లి, కమ్మనపల్లి హరిజనవాడ, కమ్మనపల్లిలలో ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కమ్మనపల్లి గడ్డలో నడుస్తున్న ఓ గానుగ పరిశ్రమను ఆయన సందర్శించారు. అక్కడ ఆయన కాసేపు చెరకు రైతులతో గడిపారు. గతంలో ఎక్కడ చూసినా చెరుకు పంటలతో గానుగ పరిశ్రమలు దర్శనమిస్తుండేవని ప్రస్తుతం మచ్చుకైనా కనిపించడం లేదన్నారు. నీటి కొరతతో రైతులు చెరకు పంట వైపు మొగ్గు చూపకపోవడమే ప్రధాన కారణంగా తెలుస్తోందన్నారు. ఏదేమైనా గతంలో ఎంతోమందికి ఉపాధిగా నిలిచి నేడు దయనీయస్థితిలో చూస్తుండడం బాధాకరమన్నారు. భవిష్యత్ లో మాత్రం బెల్లం పరిశ్రమలకు విపరీతమైన డిమాండ్ ఉంటుందని కనీసం కొద్ది మంది రైతులైనా ఈ పంటను కొనసాగిస్తే బాగుంటుందని ఆయన కోరారు. అనంతరం గతంలో జరిగిన జ్ఞాపకాలను నాయకులతో కలిసి ఆయన నెమరువేసుకున్నారు.

అటుఇటు మారుతూ..

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: అటుఇటు రాజకీయ పార్టీలు మారుతూ కండువాలు కప్పేసుకుంటూ నాయకులనే ఆయోమయంలో పడేస్తున్నారు ఆ గ్రామస్తులు. మండలంలోని బేలుపల్లి పంచాయతీ పరిధిలోని బెల్లం మడుగులో గురువారం టీడీపీ మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి సమక్షంలో పలువురు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అక్కడ టీడీపీలో చేరిన వారే శుక్రవారం మళ్లీ వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, ఎంపీపీ రెడ్డెప్ప సమక్షంలో వైసీపీలో చేరారు.

'నారాయణ'లో మై కంట్రోలర్‌పై శిక్షణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాల ఇసిఇ విభాగంలో పాఠ్యప్రణాళికలో భాగంగా నాలుగు రోజుల 'పరిశ్రమ ఓరియంట్ కోర్సు'లో భాగంగా స్టూడెంట్స్ కి 'మైక్రోకంట్రోలర్' పై శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రవిప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇసిఇ విభాగం లోని 'స్వేచ్ఛ లెర్నింగ్ సెంటర్' వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠ్యాంశాలతో పాటు, మైక్రోకంట్రోలర్ ప్రోగ్రామ్ పై శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి అయిన విద్యార్థులను, ప్రాంతీయంగా ఉన్న పల్లెటూరులకు వెళ్లి, రైతులను, గృహిణులను కలసి వారి సమస్యలను తెలుసుకొని, వాటికి సాంకేతిక పరిష్కారాలను విద్యార్థులే స్వయంగా హార్డ్ వేర్ ప్రోటో టైప్ తయారు చేసి ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో నేలలో తేమశాతం, వాయుకాలుష్యం ను గుర్తించే పరికరాలు, జలవనరుల సద్వినియోగం, పారిశ్రామిక వ్యర్థాలను నియంత్రించడం, ప్రమాదాలు గుర్తించే పరికరాలు, మొదలయినవి విద్యార్థులు స్వయంగా సర్క్యూట్ తయారుచేసి దాన్ని మైక్రోకంట్రోలర్‌తో అనుసంధానం చేశారు. వారు రాసిన ప్రోగ్రామ్ కోడ్ ప్రకారం పని చేస్తుందో లేదో స్వయంగా తెలుపుకున్నారని ఇసిఇ విభాగాధిపతి డా పి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి ఆర్‌వో ప్లాంట్ ఏర్పాటు

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్: ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా శ్రీనివాస సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు శుద్ధి చేసే నీరు అందివ్వడమే లక్ష్యంగా ట్రస్ట్ సేవ చేస్తోంది. బంగారు పేట ప్రాథమిక పాఠశాలలో, రెండు లక్షల పదివేల తో, ఆంధ్రప్రదేశ్ గిరిజన రెసిడెన్షియల్ బాలికల స్కూలులో రెండు లక్షల పదివేల , రూరల్ మండలం పంచాయతీ ఆర్ఎస్ కండ్రిగ ఎస్టీ కాలనీ లో 4 లక్షల 70 వేల తో ఈ ప్రాంతాలలో తాగునీరు సమస్యను పరిష్కరించడానికి ఆర్ఓ ప్లాంట్ ను టీవీఎస్ సంస్థ మేనేజర్ జై సింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఎస్టి కాలనీవాసులు శ్రీనివాస సేవా సంస్థ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఎంతోకాలంగా బోరుకొలైలో నీరు తాగి అనారోగ్యానికి గురై కిడ్నీ వ్యాధుల బారిన పడిన సోమసానిగుంట పంచాయతీలోని ఆర్ఎస్ కండ్రిగ, ప్రజలను చూసి టీవీఎస్ వారి దాతృత్వంతో తాగడానికి శుద్ధి చేసిన నీరు ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు అన్నారు. అనంతరం టీవీఎస్ సంస్థ మేనేజర్ జై సింగ్ మాట్లాడుతూ ఈ ప్రాంతాల్లో నీరు తాగడానికి సక్రంగా లేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఆరో ప్లాంట్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు పేట స్కూల్ హెచ్ఎం నరేష్, కృష్ణయ్య, ఏపీ గిరిజన పాఠశాల భాస్కర్ రెడ్డి, ఆర్ఎస్ కండిగ కొండయ్య రాజేంద్ర, టీవీఎస్ సంస్థ కేశవ, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని

వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: చౌడేపల్లి మండలంలోని సింగిరిగుంట వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పరికిదొన పంచాయతీ దొనపల్లికి చెందిన దిలీప్(35) విజయవాణి పాఠశాలలో బస్సు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అతను విధులు నిర్వహిస్తున్న బస్సును సోమలలో హాల్ట్ చేసి తన ద్విచక్ర వాహనంలో స్వగ్రామానికి వస్తుండగా సింగిరిగుంట చిన్నడ్యాం వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దిలీప్‌కు గాయాలయ్యాయి. ప్రమాదం గుర్తించిన స్థానికులు 108కు సమాచారం అందించి చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి చేర్పించారు. అక్కడ ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం మదనపల్లి ఆసుపత్రికి రెఫర్ చేశారు.

విద్యుత్ తీగలు తగిలి యువకుడి మృతి

ప్రజాశక్తి-శాంతిపురం: మండల పరిధిలోని తుమిసి పంచాయతీ బురడసిద్దనపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ విద్యుత్ తీగలు తగిలి మృతిచెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. శుక్రవారం మధ్యాహ్నం మేకల మేత కొరకు వెళ్లిన రాజశేఖర్ పొలం వద్ద వేలాడుతున్న ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి మృతి చెందాడని తెలిపారు. మృతి చెందిన రాజశేఖర్ కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి పోస్టుమార్టం నిమిత్తం పంపారు. రాళ్ళబూదుగూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జీవకోటికి నీరే ఆదారం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: జీవకోటికి నీరు ప్రాణదానమని ఇంచార్జ్ హెచ్ఎం వేణురెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని టేకుమంద జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా హెచ్ఎం వేణురెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు షంషీర్ ఖాన్, విజయకుమారిలు మాట్లాడుతూ నీటి సంరక్షణ మనందరి బాధ్యతని ప్రతి ఒక్కరూ నీటిని సంరక్షించేందుకు ప్రతిజ్ఞ పూనుకోవాలన్నారు. వర్షపు నీటిని సక్రమంగా వాడుకుంటూ భూగర్భ జలాలను పెంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులచే నీటిని వృథాగా చేయమని ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాలలోని రామన్ సైన్స్ క్లబ్ విద్యార్థులు నీటిబిందువు ఆకారంలో ఏర్పడి, జలప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవకీ, కేశవులు, వెంకటస్వామి, జయప్రకాశ్, వెంకటరమణ, శుభలక్ష్మి పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-పుంగనూరు: పుంగనూరు పట్టణంలోని వైసిపి పార్టీకి చెందిన ముస్లిం మైనారిటీలు శుక్రవారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చల్ల రామచంద్రారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. మైనార్టీ యువత ఉద్దేశించి అయన మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీలకు తీరని అన్యాయం చేసిందన్నారు. మైనార్టీలకు ప్రవేశపెట్టినటువంటి రంజాన్ తోఫా పూర్తిగా నిలిపివేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా, మైనారిటీలు అభివృద్ధి చెందాలన్న టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. పుంగనూరు పట్ట ణానికి చెందిన మైనార్టీ యువత భారీగా తెలుగుదేశం పార్టీలో చేరడం చాలా సంతోషదగ్గ విషయమన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: PUTTUR

E.A. No. 597 OF 2016
O.E.P. No. 49 OF 2014
O.S. No. 46 OF 2010

V. Rajeswari ... Claim Petitioner

Vs.

M. Munaswamy & others ...Respondents

Notice to respondent No.5 and 6

P. Someswari (Respondent NO.5), W/o. Hemachandra Kumar, D.No. 8-50, Rayapuram, Dhornakambala Cross Road, Chandragiri.

P. Balasaraswathi, (Respondent No.6), W/o. P. Srinivasulu, D.No. 36-64, Kapukandriga Village, Pullur Post, S.R. Puram Mandal, Chittoor District

Madams,

Please take notice that the decree holders filed the above E.A. No. 597 of 2016 against the respondents, the respondent No.3 M.Papamma @ Govindamma died to add LRs of the respondents No. 5 and 6 the above E.A. is posted to 28-03-2024 for your appearance. If you have got any objection you may appear on 28-03-2024 at 10-30 AM either in person or through your counsel and filed your objections. In the event of your failure, the matter will be decided exparte.

Sri. V.KRISHNA REDDY, M.A.B.L.,
Advocate for claim petitioner
Tirupati

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: PUTTUR

E.A. No. 596 OF 2016
O.E.P. No. 49 OF 2014
O.S. No. 46 OF 2010

V. Mohan Kumar ... Claim Petitioner

Vs.

M. Munaswamy & others ...Respondents

Notice to respondent No.5 and 6

P. Someswari (Respondent NO.5), W/o. Hemachandra Kumar, D.No. 8-50, Rayapuram, Dhornakambala Cross Road, Chandragiri.

P. Balasaraswathi, (Respondent No.6), W/o. P. Srinivasulu, D.No. 36-64, Kapukandriga Village, Pullur Post, S.R. Puram Mandal, Chittoor District

Madams,

Please take notice that the decree holders filed the above E.A. No. 596 of 2016 against the respondents, the respondent No.3 M.Papamma @ Govindamma died to add LRs of the respondents No. 5 and 6 the above E.A. is posted to 28-03-2024 for your appearance. If you have got any objection you may appear on 28-03-2024 at 10-30 AM either in person or through your counsel and filed your objections. In the event of your failure, the matter will be decided exparte.

Sri. V.KRISHNA REDDY, M.A.B.L.,
Advocate for claim petitioner
Tirupati

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: PUTTUR

E.A. No. 595 OF 2016
O.E.P. No. 49 OF 2014
O.S. No. 46 OF 2010

V.Kandappa ... Claim Petitioner

Vs.

M. Munaswamy & others ...Respondents

Notice to respondent No.5 and 6

P. Someswari (Respondent NO.5), W/o. Hemachandra Kumar, D.No. 8-50, Rayapuram, Dhornakambala Cross Road, Chandragiri.

P. Balasaraswathi, (Respondent No.6), W/o. P. Srinivasulu, D.No. 36-64, Kapukandriga Village, Pullur Post, S.R. Puram Mandal, Chittoor District

Madams,

Please take notice that the decree holders filed the above E.A. No. 595 of 2016 against the respondents, the respondent No.3 M.Papamma @ Govindamma died to add LRs of the respondents No. 5 and 6 the above E.A. is posted to 28-03-2024 for your appearance. If you have got any objection you may appear on 28-03-2024 at 10-30 AM either in person or through your counsel and filed your objections. In the event of your failure, the matter will be decided exparte.

Sri. V.KRISHNA REDDY, M.A.B.L.,
Advocate for claim petitioner
Tirupati

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: PUTTUR

E.A. No. 19 OF 2017
O.E.P. No. 49 OF 2014
O.S. No. 46 OF 2010

V.Mallikarjun ... Claim Petitioner

Vs.

M. Munaswamy & others ...Respondents

Notice to respondent No.5 and 6

P. Someswari (Respondent NO.5), W/o. Hemachandra Kumar, D.No. 8-50, Rayapuram, Dhornakambala Cross Road, Chandragiri.

P. Balasaraswathi, (Respondent No.6), W/o. P. Srinivasulu, D.No. 36-64, Kapukandriga Village, Pullur Post, S.R. Puram Mandal, Chittoor District

Madams,

Please take notice that the decree holders filed the above E.A. No. 19 of 2017 against the respondents, the respondent No.3 M.Papamma @ Govindamma died to add LRs of the respondents No. 5 and 6 the above E.A. is posted to 28-03-2024 for your appearance. If you have got any objection you may appear on 28-03-2024 at 10-30 AM either in person or through your counsel and filed your objections. In the event of your failure, the matter will be decided exparte.

Sri. V.KRISHNA REDDY, M.A.B.L.,
Advocate for claim petitioner
Tirupati

IN THE COURT OF THE IIND ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.No: 526/2020

Between
Union Bank of India,erstwhile Andhra Bank, Darga Junction branch, rep. by its Branch Manager ...Plaintiff
And
B.Shakeela ...Defendant.

SUIT SUMMONS TO THE DEFENDANT.

To
B.Shakeela W/o late Babu,
Muslim, aged about 28 years,
Resident of D.No; 4-125, Balaji Nagar,
Greamspet, Chittoor town & district,
Business in D.No: 14-1259/1, Tharaka towers, Ramnagar colony,
Chittoor town & district-517002.

Sir, Please take notice that the above suit is filed against you and another in the above suit for recovery of suit amount and the said matter is posted for filing of this publication which is to be published on or before 26-03-2024 and posted the above suit to 16-04-2024 for your appearance before the said Court. Please be present on **16-04-2024 at 10-30 a.m.**, before the said court either in person or through your advocate. Otherwise, the matter will be decided exparte.

Sd/- V.LOKANADHA NAIDU
Advocate for plaintiff
Chittoor, Date: 21-03-2024

IN THE COURT OF THE IIND ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.No: 533/2020

Between
Canara Bank, Mangasamudram branch. Rep. by its Branch Manager ...Plaintiff.
And
T.V.Lavanya & another ...Defendants.

SUIT SUMMONS TO THE 2ND DEFENDANT.

To
Babu Ramachandran (R.Babu) S/o Ramachandran, Hindu, aged about 50 years, resident of D.No; 252, Main road, Paradarami,
Paradarami Vellore,
Tamilnadu-632603

Sir, Please take notice that the above suit is filed against you and another in the above suit for recovery of suit amount and the said matter is posted for filing of this publication which is to be published on or before 26-03-2024 and posted the above suit to 16-04-2024 for your appearance before the said Court. Please be present on **16-04-2024 at 10-30 a.m.**, before the said court either in person or through your advocate. Otherwise, the matter will be decided exparte.

Sd/- V.LOKANADHA NAIDU
Advocate for plaintiff
Chittoor, Date: 21-03-2024